# స్వచ్ఛతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

- ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జెండాఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 19 జనవరి 2025 | పేజీలు 8

## సొంత కార్యకర్తల నుంచి
# లంచాలు ఏంటీ?

- కొందరు ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్‌ఛార్జీల తీరు పై జిల్లా అధ్యక్షుడు అసహనం
- డీలర్ షాపులు ఇప్పిస్తామని రూ.లక్షల్లో డబ్బులు వసూళ్లు చేసారా?
- పార్టీని నమ్ముకొని పని చేసిన అవమానాలతో జైళ్లకు వెళ్లాం
- అధికారంలోకి వచ్చాక సొంత కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారు
- కొందరు నేతల తీరును సీఎం దృష్టికి తీసుకెళ్తా
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో గెలిచిన కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జిలు సొంత కార్యకర్తల నుంచే లంచాలు తీసుకోవడం ఏమిటని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన అనంతరం ఆయన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర నాయకులు వై.నాగేశ్వర రావుయాదవ్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

## అన్ని పనులకూ
# అమ్యామ్యాలే

- సొంత క్యాడర్‌నూ వదలని ప్రజాప్రతినిధులు, ఇంఛార్జ్‌లు
- సాగునీటి సంఘాల ఎన్నికల్లోనూ వసూల్ రాజాలు
- డీలర్ పోస్టుకూ ధర నిర్ణయించిన నేతలు
- తిరుమల దర్శన సిఫారసు లేఖలను అమ్ముకుంటున్న వైనం
- ఎన్నికల్లో వాళ్లేమీ తమ కోసం ఉచితంగా పని చేయలేదంటున్న నేతలు
- స్వయంగా జిల్లా అధ్యక్షుడి ఆరోపణలతో సంచలనం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో:**

చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ల అనేక పోరాటాల ఫలితంగా ఐదేళ్ల తర్వాత తెదేపా అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తవుతుండగా ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల్లో చేసిన ఖర్చును తిరిగి సంపాదించుకునేందుకు మెజారిటీ ప్రజాప్రతినిధులు దుకాణాలు తెరిచారన్న ఆరోపణలు మొదటి నెల రోజుల నుండే ప్రారంభమయ్యాయి. ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి అది ముడితేనే పని చేయడం అనేది ప్రజాప్రతినిధులు పనిగా పెట్టుకున్నారన్న ఆరోపణలున్నాయి. సొంత క్యాడర్‌కు చిన్నపాటి పదవులు కట్టబెట్టేందుకు కూడా ఆమ్యామ్యాలు వసూలు చేస్తున్న ప్రజాప్రతినిధు, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్ లుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం తన డబ్బు తీసుకుని పని చేశారే తప్ప స్వచ్ఛంధంగా చేయలేదని తామెందుకు ఉచితంగా పని చేయాలని ఆయా ప్రజాప్రతినిధులు, ఇంఛార్జ్‌లు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. తన డబ్బుతో ఎన్నికల్లో పని చేసిన వాళ్లు తెదేపాకు చెందిన వారైనా సరే పదవులు కావాలన్న, సిఫారసు లేఖలు కావాలన్నా, చివరకు తిరుమల దర్శనానికి లేఖ ఇవ్వాలన్నా సొంత పార్టీ క్యాడర్ అయినా సరే జేబులు నింపాల్సిందేనన్న నిబంధనను ప్రజాప్రతినిధులు, ఇంఛార్జ్‌లు పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి శనివారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో కార్యకర్తల వద్దే డబ్బులు తీసుకుంటున్నారంటూ ఇంఛార్జ్‌లు, ప్రజాప్రతినిధులపై ఆరోపణ చేయడం పరిస్థితికి అద్దం పడుతోంది.

2లో

## కేంద్రం సహకారంతో
# ఏపీ పురోభివృద్ధి

- విశాఖ ఉక్కుకు చేయూత అందించేందుకు కేంద్ర నిధులు హర్షణీయం
- వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పూర్తిగా దెబ్బతింది
- వాల్మీకులను ఎస్టీ జాబితాలో మాదాసికురువలను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కృషి
- బీజేపీ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి



2లో

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారధి వాల్మీకి

## తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక
# ఎన్టీఆర్

- ఘనంగా ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి



ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారకరామారావు అని గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలుగువారి సత్తా చాటారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కొనియాడారు. శనివారం ఎన్‌టీఆర్ 29వ వర్ధంతి పురస్కరించుకుని శ్రీనివాససెంటర్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ చరిత్ర మరువని నటనా కౌశలం, తెలుగువారిపై మమకారంతో టీడీపీ

మిగతా 2లో

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

- నివాళులర్పించిన టిడిపి నాయకులు,కార్యకర్తలు




నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేఈ ప్రభాకర్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్‌లతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఏదైనా చేయాలన్న సంకల్పంతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి వారి అభ్యున్నతికి

మిగతా 2లో

సూర్య



# అన్ని పనులకూ ఆమ్యామ్యాలే

(మొదటి పేజీ తరువాయి)

తెదేపాకు చెందిన కొంత మంది ప్రజాప్రతినిధులపై బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల సొంత క్యాడర్ ఇలాంటి విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. సాగునీటి సంఘాల ఎన్నికల సమయంలో కొందరు నేతలు పదవులు కట్టబెట్టేందుకు సొంత పార్టీ క్యాడర్ నుండి పెద్ద ఎత్తున సొమ్ములు వసూలు చేశారన్న ఆరోపణలున్నాయి. సాగునీటి సంఘం స్థాయిని బట్టి లక్ష నుండి 10 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు చెబుతున్నారు. నంద్యాల జిల్లాలో ఒక షాడో ఎమ్మెల్యే మొహమాటం లేకుండా సాగునీటి సంఘాల ఎన్నికల్లో పదవులు కోరుకున్న సొంత పార్టీ క్యాడర్ నుండి బహిరంగంగానే డబ్బులు వసూలు చేశారు. ఇక, డీలర్ పోస్టుల భర్తీకి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఖాళీగా ఉన్న డీలర్ పోస్టుల భర్తీకి ఇటీవల నిర్వహించిన అర్హత పరీక్ష తర్వాత భర్తీకి సొంత క్యాడర్‌ను పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణలు ప్రజాప్రతినిధులు, ఆయా నియోజకవర్గాల పార్టీ ఇంఛార్జ్‌లపై పెద్ద ఎత్తున వినిపించాయి. దీంతోనే అర్హత పరీక్షల తర్వాత కూడా డీలర్ పోస్టులను భర్తీ చేయకుండా నిలిపివేశారని అంటున్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఒకట్రెండు నియోజకవర్గాలు మినహా అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ క్యాడర్ తమతమ ప్రజాప్రతినిధులు, ఇంఛార్జ్‌ల తీరును నిరసిస్తోంది. మధ్యాహ్న భోజన పథకం కేటాయించాలన్న డబ్బులు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. పోలీసుల నుండి కూడా ఆయా నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పోస్టింగ్‌ల కోసం పెద్ద ఎత్తున సొమ్ములు వసూలు చేస్తున్నారన్నది బహిరంగ రహస్యం. తిరుమల వెంకన్న దర్శన సిఫారసు లేఖలను కూడా కొంత మంది ప్రజాప్రతినిధులు అమ్ముకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. బ్రేక్ దర్శన టికెట్లను బహిరంగంగానే విక్రయిస్తున్నారు. ప్రజాప్రతినిధుల పిఏ, పిఎస్‌లు లంచావతారుల అవతారమెత్తారన్నది బహిరంగ రహస్యం. వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లూ వారిని ఎదుర్కొనేందుకు ఎన్నో కష్టనష్టాలు పడ్డ తమకు ఐదేళ్ల తర్వాత తమ పార్టీ అధికారంలోకి వచ్చినా అవే కష్టాలు తప్పడ ం లేదని గ్రామీణ స్థాయి నేతలు జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. కార్యకర్తల నుండి ఎవరెవరు ఎంత వసూలు చేశారన్న వివరాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌కు అందజేస్తానని తిక్కారెడ్డి ప్రకటించారు. ఇప్పటికే పని తీరు సరిగా లేని ప్రజాప్రతినిధులను గుర్తించిన అధిష్టానం పని తీరు మెరుగుపరుచుకోకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరికలు చేసింది. సోషల్ మీడియాను ఉపయోగించుకోలేకపోతున్నారంటూ చంద్రబాబు నేరుగా కొందరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో స్వయంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు సొంత ప్రజాప్రతినిధులు, నియోజకవర్గాల ఇంఛార్జ్‌లపై చేసిన ఆరోపణలపై పార్టీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# సొంత కార్యకర్తల నుంచి లంచాలు ఏంటీ?

(మొదటి పేజీ తరువాయి)

కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు రేషన్‌డీలర్ షాపులు ఇప్పిస్తామంటూ కార్యకర్తల నుంచి రూ.2లక్షల దాకా వసూళ్లు చేస్తున్నారని, ఇదేం పద్ధతి అంటూ అసహనం వ్యక్తం చేశారు. మేమంతా టీడీపీ నమ్ముకొని పని చేసి అవమానాలకు గురయ్యామని, గత వైసీపీ ప్రభుత్వంలోజైళ్లకు సైతం వెళ్లామని, బుల్లెట్ గాయాలకు కూడా గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు సొంత కార్యకర్తలనే ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కురువ సామాజిక వర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి బస్తిపాటి నాగరాజును గెలిపించామని, అయితే ఆయన తన గ్రామంలో ఓ పోస్టింగ్ ఇప్పిస్తే ఆయనను ఇబ్బంది పెడుతున్నారని, ఒక బీసీ ప్రజాప్రతినిధిని ఇలా ఇబ్బంది పెడతారా అంటూ నిలదీశారు. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు వ్యవహరిస్తున్న తీరు వల్ల సీఎం, లోకేష్, డిప్యూటీ సీఎంలకు చెడ్డపేరు వస్తుందని, ఈ వ్యవహారాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కెవి.సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, పద్మలతరెడ్డి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ థరూమ్‌జేమ్స్, బీసీ సెల్ నాయకులు సత్రం రామక్రిష్ణుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రం సహకారంతో ఏపీ పురోభివృద్ధి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రం నుంచి నిధుల వరద ప్రారంభమైందని, కేంద్ర ప్రభుత్వం సహాయం తోనే ఏపీ పురోభివృద్ధి చెందుతుందని, అందుకే మొదటి నుంచి డబుల్ ఇంజన్ సర్కార్ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తున్నామని బీజేపీ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. శనివారం నగరంలోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు పోలంకి రామస్వామి, మీసాల ప్రేమ్‌కుమార్‌లతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమై వెనుకబడి పోయిందన్నారు. ప్రజలు ఎన్‌డీయే కూటమికి వ్యూహాత్మక విజయం అందించార న్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధికి కేంద్రం నిధులు అందిస్తుందన్నారు. విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు అన్న విషయాన్ని కేంద్రంలో మోడీ ప్రభుత్వం గుర్తించి ఉక్కు కర్మాగారాన్ని ఆదుకునేందుకు రూ.1,200కోట్ల నిధులు కేటాయించిందన్నారు. ఉక్కు ఉత్పత్తిని పెంచేందుకు కావాల్సిన మరింత సహాయంతోపాటు గనులు కేటాయించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు అందిస్తుందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు చేపట్టారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు, మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందించేలా ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బీజేపీ నాయకులునాగరాజుయాదవ్,కాశీవిశ్వనాథ్,మాలతి,మధుగౌడ్,పిటీ.సాయిప్రదీప్ పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్‌టీఆర్

(మొదటి పేజీ తరువాయి)



పూలమాలలు వేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం



ఎంపీ బైరెడ్డి శబరి కార్యాలయంలో పూలమాలలు వేస్తున్న దృశ్యం

పార్టీని స్థాపించిన 8 నెలల్లోనే అధికార కైవసం చేసుకున్న గొప్ప వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు. ఇలా మాట్లాడుకుంటూ స్పురణకు వచ్చే ఒకే ఒకపేరు నందమూరి తారకరామారావు అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రారంభించిన రూ.2లకే కిలో బియ్యం పథకం ఎంతో మేలైనదని, ఎందరికో ఆచరణీయమైనదన్నారు.తెలుగువారి సత్తాను ఢిల్లీదాకా చాటారనికీర్తించారు. అటు సినిమా, ఇటు రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఎన్‌టీఆర్, తెలుగుబిడ్డగా జన్మి ంచడం తెలుగువారికి గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ సీడ్స్ అభివృద్ధి కార్పరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారె డ్డి, దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, కళారాధన అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి అభిమానులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మావనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఏపీ మైనారి టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహమ్మద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావుయాదవ్, నాగేంద్ర, రవికుమార్, సోమిశెట్టి నవీన్, సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు అబ్బాస్, పరమేష్, రామాంజనేయులు, పద్మలతారెడ్డి, పార్టీ నాయకులు అశోక్, కేఈ జగదీష్, దాసెట్టి శ్రీను, చంద్రశేఖర్, రాంబాబు, నంది మధు, జేమ్స్, పేరపోగు రాజు, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, ఎల్లప్ప, తిరుపాల్‌బాబు, చంద్రకాంత్, రామక్రిష్ణ, షేక్షావలి, లక్ష్మిరెడ్డి, పోలిరెడ్డి, మోహన్‌రావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా నిత్యం వారి ఆరోగ్యం పట్ల పర్యవేక్షణతో పాటు శ్రద్ధ వహించాలని గోవర్ధనగిరి వైద్యాధికారులు డాక్టర్ ఎన్.శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ ఎన్.నవీన్‌కుమార్‌లు అన్నారు. ఈనెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరిగే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంప్ కార్యక్రమంపై హెల్త్ వెల్నెస్ సెంటర్ల సిబ్బందికి, సచివాలయం, ఏఎన్‌ఎంలకు, ఆశావర్కర్లకు, స్వచ్ఛంద మేలు వాలంటీర్లకు శనివారం అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించి, ర్యాలీ చేశారు.గోవర్ధనగిరి కమ్యునిటీ హెల్త్ అధికారిణీ భాగ్యలక్ష్మి, ఫిమేల్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సుంకులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రంలోని వడ్డెర సంఘం అధ్యక్షుడు వడ్డె మహేష్‌బాబు ఆధ్వర్యంలో శనివారం వడ్డెగేరిలో వెలసిన శ్రీసుంకులమ్మ అమ్మవారికి పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబుతో పాటు సీనియర్ టిడిపి నాయకులు ఎల్‌ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, టిడిపి మండల అధ్యక్షులు టి.బలరాంగౌడ్, టిడిపి యువ నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం నాయకులు వడ్డె అశోక్‌కుమార్, మల్లికార్జున, గోవర్ధనగిరి బ్యాండ్ మద్దిలేటి, ఎల్లనాగి, రాము, చిన్నరంగడులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్‌స్టాపులు, రైల్వేస్టేషన్లు తదితర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఈనెల నుంచి 12నెలల పాటు నెలకు ఒక థీమ్‌తో స్వచ్ఛత కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి



ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న కలెక్టర్ రాజకుమారి

మాసానికి సంబంధించి న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామన్నారు. బస్టాండ్ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ ప్లాట్‌ఫామ్స్, దుకాణాలు, హోటళ్లు, చిరు షాపులన్నింటిని పరిశీలించి చెత్తా చెదారాన్ని తొలగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. దుకాణాదారులతో మాట్లాడుతూ వేస్ట్ మెటీరియల్‌ను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త



చెట్ల మొక్కను నాటుతున్న కలెక్టర్ , ఆర్టీసీ ప్రజా రవాణాశాఖ అధికారి

బుట్టల్లో వేసేందుకు పెద్దపెద్ద చెత్త కుండీలను ఏర్పాటు చేసి సైన్‌బోర్డులు ప్రదర్శించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసి రవాణాశాఖ అధికారి రజియా సుల్తానా, డిపో మేనేజర్ గంగాధర్, వార్డ్ కౌన్సిలర్ శేషయ్యలు పాల్గొన్నారు. అంతకు ముందు నంద్యాల మున్సిపల్ కార్యాలయం నుంచి మున్సిపల్ టౌన్‌హాల్ వరకు నిర్వహించిన స్వచ్ఛత భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా జెండాఊపి ప్రారంభించారు. అనంతరం



కలెక్టర్ కార్యాలయ పరిసరాల్లో చెత్త తొలగింపులో పాల్గొన్న కలెక్టర్ , జాయింట్ కలెక్టర్

మధ్యాహ్నం సమయంలో కలెక్టరేట్ ముఖ ద్వారం నుంచి పిజిఆర్‌ఎస్ సెంటినరీ హాలు, కలెక్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రాము నాయక్, జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ సేవయే మాధవ సేవా అంటూ, ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో భోజనాలను వడ్డించారు. అలాగే వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. మంత్రాలయం



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ ఇంచార్జీ

నియోజకవర్గాన్ని క్లీన్ అండ్ గ్రీన్ నియోజ కవర్గంగా మార్చడానికి స్వచ్ఛత నివాస్ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారం భించారు. క్లీన్ అండ్ గ్రీన్‌గా పరిసరాలను ఉంచుకోవడం మనందరి బాధ్యత అంటూ, అధికారులు, నాయకులతో కార్యకర్తలు కలిసి ఆయన కూడ రోడ్లను క్లీన్ చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, రాకేష్‌రెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పవన్ కుమార్, మాల పల్లె వెంకటేష్, ఎంపిడిఓ శోభరాణి, ఈఓఆర్‌డి ప్రభావతి, ఈఓ నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ముద్దు బిడ్డ స్వర్గీయ ఎన్టీఆర్



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

- ప్రజా కలియుగంలో ప్రజా నాయకుడు ఎన్టీఆర్
- సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ప్రజలే దేవుళ్లుగా భావించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని మాజీ ఎంపిపిలు కృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ సంజన్నలు పేర్కొన్నారు. నట సార్వభౌముడు, ప్రజాయుగంలో ప్రజల నుంచి మొట్టమొదటిగా రాజకీయ ఆరంగ్రేటం చేసిన ప్రజా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు జాతి ముద్దు బిడ్డ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు, బ్రెడ్లు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం నినాదంతో సినీరంగాన్ని వదిలి తెలుగు ప్రజల కోసం, తెలుగు జాతి కోసం దేశంలో తెలుగువారు ఉన్నారనే ఉద్దేశ్యంతో గుర్తించేవిధంగా తెలుగుదేశం పార్టీని కానుకగా ఇచ్చిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఫ్యాక్షనిజానికి, పెత్తందారులకు, దొరల పరిపాలనకు చరమగీతం పాడిన ఘనత కూడ ఎన్టీఆర్ అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలుగుదేశం ప్రజలు చిరస్థాయిగా నిలిచేవిధంగా ఆయన పరిపాలన రాముని పరిపాలన మాదిరిగా రామారావు పరిపాలన కొనసాగిందని గుర్తించుకోవాలన్నారు. ఆయన ఆశయాలను, అడుగుజాడల్లో కార్యకర్తలు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నరసప్ప, మాజీ ఎంపిటీసీ మల్లికార్జున, వార్డు మెంబరు ఫోటో వీరేష్, నాయకులు రాజశేఖర్, రవి, మాజీ సర్పంచు సుదర్శన్, వీరేష్, నరసప్ప, యువ నాయకులు నరసప్ప, ఉపేంద్ర, రామాంజిని, మహానంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



**కల్లూరు, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం ఉంటుందని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ పరిధిలోని 19వార్డు జోహరాపురంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెరుగు పురుషోత్తరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, వార్డు నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా కల్లూరు మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ దీప్తి, డీఎల్‌డీవోరమణారెడ్డి, ఎంపీడీవో జివిఎస్.రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, ఎంపీటీసీ మునిస్వామి పాల్గొన్నారు.

## విలు విద్య పోటీల్లో రాణించాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విలు విద్య పోటీల్లో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని వీఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వాసురెడ్డి అన్నారు. నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో సంక్రాంతి సెలవు దినాల్లో విలు విద్య శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు శనివారం మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వాసురెడ్డి శిక్షణ పొందిన క్రీడాకారులను అభినందించారు. విలు విద్య వల్ల ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేశారు.

## సాహిత్య చరిత్రలో సాహితీ స్రవంతిది చారిత్రక అధ్యాయం



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** సాహిత్య చరిత్రలో సాహితీ స్రవంతిది చారిత్రక అధ్యాయం అని ప్రసిద్ధ జర్నలిస్టు, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెలకపల్లి రవి అన్నారు. తెలకపల్లి నరసింహయ్య 6వర్ధంతిని పురస్కరించుకొని ఆయన నివాసాన్ని సాహితీ స్రవంతి ప్రాంతీయ కార్యాలయంగా శనివారం ఏర్పాటు చేశారు. ముందుగా నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చారిత్రక నవల చతురిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలకపల్లి రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు రంగామోహన్, లలిత కళాసమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, రచయిత్రి నాగమణి, ఇనాయతుల్ల, సయ్యద్‌జహీర్, బసవరాజు, ఏవీరెడ్డి, ఆవుల చక్రపాణియాదవ్, విజయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ముద్దు బిడ్డ ఎన్టీఆర్ : ఎమ్మెల్యే



**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** తెలుగుజాతి ముద్దు బిడ్డ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీరామారావు అని ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరంలో పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాలకు చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేకరించిన రక్తాన్ని అత్యావసర పరిస్థితుల్లో ప్రమాదంలో గాయపడిన వారికి తలసేమియా వ్యాధి పిల్లలకు, రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు అందిస్తామన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి ర క్తదానం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే గుత్తి సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రకు కట్టుబడి ఉందాం

## జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, అనారోగ్యాలకు దూరంగా ఉంటూ స్వచ్ఛ ఆంధ్రకు మనమందరం కట్టుబడి ఉందామని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్యాపిలిలోని ఆర్టీసి బస్టాండ్ నందు జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, తహశీల్దార్ భాకరి, ఎంపిడిఓ శ్రీనివాసరావులు చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ బండ్లలో వేయాలని సూచించారు. అలాగే ఇంటిలోని మురికినీరు ఆరుబయటకు ప్రవహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైనేజ్ కాల్వలలో చెత్తను వేసి మురికినీరు ప్రవహించకుండా చెత్త అడుపడుతుందని, దీంతో మురికినీరు నిల్వ ఉండటంతో వాటిపై దోమలు వ్యాపించి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యేందుకు ఆస్కారం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరం పరిశుభ్రమైన వాతావరణంలో జీవించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బాలకృష్ణ, ఈఓ శివకుమార్‌గౌడ్, పిఆర్ఏఈ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీనివాసులు, ఏపిఓలు వెంకటరమణ, రవీంద్ర, గండికోట రమేష్, వెంకటేష్, వెలుగు, గ్రామపంచాయితీ, గ్రామ పంచాయితీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్లను శుభ్రం చేస్తున్న జడ్పిటిసి, అధికారులు, నాయకులు

## ఆర్ఐలుగా మరో నలుగురికి చోటు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగంల మరో నలుగురికి ఆర్ఐలుగా చోటు కల్పించారు. శనివారం నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూలు విషయంలో కొంత వెనుకబాటు ఉండటంతో సీనియర్లు అయినా రాజు, మన్సూర్ బాష, శ్రీకాంత్, ఖలీల్‌ను ఆర్ఐలుగా నియమించినట్లు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్న ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారని గిరిగెట్ల, చెన్నంపల్లి సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబుచౌదరి, వెంకటపతి అన్నారు. శనివారం ఆయా గ్రామాల్లో స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేయించారు. ప్రజలతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాతన సర్పంచ్ అన్వర్‌బాష, పంచాయతీ కార్యదర్శులు కార్తీక్‌రంగనాథ్, శివ, గోపాల్, హెల్త్ కార్యదర్శులు శ్రీదేవి, నాగమణి, శాంతి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీవో నెం..77ను రద్దు చేయాలి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్:77 ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని సీపీఐ కార్యాల యంలో ఏఐఎస్ఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అక్షరాస్యతను పెంచడం కోసం విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. తల్లికి వందనం ఈ విద్యాసంవత్సరంలోనే అమలు చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు అభి, అశోక్, వర్ధన్, అక్షర, పండు, నాని, చిన్న పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

## స్వర్ణాంధ్ర..స్వేచ్ఛాంధ్రను విజయవంతం చేయండి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టంగుటూరు ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ సిహెచ్ శివశంకరుడు తెలిపారు. మండల పరిధిలోని టంగుటూరి ఆరోగ్య కేంద్రం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించి ర్యాలిని చేయడం జరిగింది. స్వచ్ఛత అంటే ప్రతి ఒక్కరి బాధ్యత మన ఆంధ్ర మన బంగారం కష్టపడటం మన వంతు అభివృద్ధి మన హక్కు అనే విషయాల గురించి పూర్తిగా వివరించారు. అంతేకాకుండా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలితోపాటు శ్రమదానం చేయించి ప్రతిజ్ఞ చేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకరుడు, డాక్టర్ సోహెల్ బాబు, సర్పంచ్ నాగమద్దిలేటి, పంచాయితీ సెక్రెటరీ వెంకట్ నాయక్, నరసింహులు, ఆసుపత్రి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జంగా లపేట పాఠశాల వద్ద, 23, 24వ తేదీల్లో తరిగోపుల గ్రామాల్లో నిర్వహించే ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గోపికృష్ణ తెలిపారు. ఇంత వరకు ఆధార్ నమోదు8 చేయని చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి అన్నారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు ఆధార్ ప్రామాణికమని తెలిపారు.

సూర్య



# స్వచ్ఛ కోవెలకుంట్లగా మారుద్దాం : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి




స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్న బిసి జనార్ధన్ రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లను స్వచ్ఛ కోవెలకుంట్లగా మారుద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. కోవెలకుంట్లలో మూడవ శనివారం మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పాండురంగ స్వామి దేవాలయం ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఎంపీడీఓ వరప్రసాద రావు, ఈఓపిఆర్‌డి ప్రకాష్ నాయుడు, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధులు అధిఖ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పాండురంగ స్వామి దేవాలయం నుంచి స్థానిక గ్రామ పంచాయతీ సర్కిల్ వరకు నిర్వహించారు. ర్యాలీ అనంతరం మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని వీధుల్లో, మురికి నీటి కుంటలు, చెత్తా చెదారం, ప్లాస్టిక్ కవర్లు వంటివి లేకుండా పరిశుభ్రంగా ఉంచుకునేలా ఆయా కుటుంబాల సభ్యులు తమవంతు బాధ్యతగా పరిశుభ్రత చేపట్టాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు వీటిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. మురికి నీరు నిల్వ ఉండటం వల్ల అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన గ్రామాలతో పాటు రాష్ట్రంను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమానంగా చేపడుతుందన్నారు. అనంతరం పలు సమస్యలను ప్రజలు అర్జీల ద్వారా మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గువ్వల సుబ్బా రెడ్డి, గడ్డం నాగేశ్వర్ రెడ్డి, గడ్డం అమర్నాధ్ రెడ్డి, పెనుగొండ రాజశేఖర్, గార్లపాటి జగదీశ్వర్ రెడ్డి, కలుగొట్ల నాగార్జున్ రెడ్డి, కంపమల్ల చిన్న సుబ్బారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రేవనూరులో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

**రేవనూరు గ్రామంలో :** మండలంలోని రేవనూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యా సాగర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంను శనివారం చేపట్టారు. ఆసుపత్రి ఆవరణలో చెత్తా చెదారంను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా డా.విద్యా సాగర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. మురికి నీరు నిల్వ ఉండట వల్ల దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఎవరి ఇంటి ముందు వారు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, పాల్గొన్నారు.

## స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ తనిఖీ



వైద్యులతో మాట్లాడుతున్న డీఎంఈ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు సర్వజన వైద్యశాల లోని స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను శనివారం ఏపీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీఎంఈ డాక్టర వెంకటేశ్వరరావు తనిఖీ చేశారు. ఇన్‌స్టిట్యూట్‌లోని పలు విభాగాలను పరిశీలించి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అమలయ్యే విధంగా చూడాలన్నారు. హెచ్‌వోడీలతో సమావేశం నిర్వహించారు. అత్యవసర విభాగానికి సీఎంలతోపాటు మిగతా సిబ్బందిని కేటాయించా లన్నారు. ఆసుపత్రిలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్యులు పని వేళ్లలో ఖచ్చితంగా ఆసుపత్రుల్లో ఉండాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్, సివిల్ పరికరాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ, ఆయా విభాగాల అధికారులు పృధ్వీ వెంకటేష్, సీతారామయ్య, వెంకటేశ్వరరావు, హేమనళిని, సింధుసుబ్రమణ్యం, బాలశివనగాంజన్, కిరణ్‌కుమార్, వైద్యులు రామ్‌శివవనాయక్, ఇక్బాల్‌హుసేన్, శ్రీనివాసులు, మాధవిశ్యామల, లక్ష్మిభాయి, శివకుమార్, రమేష్‌బాబు, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**– నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు**



**కర్నూలు నగరం, మేజర్ న్యూస్:** నగరంలో స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించా లని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శనివారం నగరంలోని సి. క్యాంపు కూడలిలో నగర పాల క సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్‌తోపాటు పోలీసు 2వ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్‌బాష, పర్యావరణ నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిశోర్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా సీక్యాంపు కూడలిలో మానవహారం నిర్వహించి, అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యాపారులకు అవగాహన కల్పించారు. బిక్యాంపు పాకెట్ పార్కులతో స్వచ్ఛత పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.రవీంద్రబాబు మాట్లాడుతూ వ్యాపారులు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా చెత్తా కుండీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో 100శాతం ఇంటింటి చెత్తా సేకరణ జరుగుతుందని, ప్రజలు ఎక్కడపడితే చెత్త వేయకుండా, నగర పాలక వాహనాలకే అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి విశ్వేశ్వరరెడ్డి, టీపీఆర్‌వో వెంకటలక్ష్మి, పారిశుధ్య తనిఖీదారులు అనిల్‌కుమార్, హుసేన్, ఆర్.రాజు, రమేష్, వలి, మునిస్వామి, లోకేష్, ఆంజనేయులుగౌడ్, మల్లికార్జున, శానిటేషన్ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం మహానంది సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాలువ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ఉల్లి మధు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత ఎన్టీఆర్ అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రతినిధిగా ఖ్యాతి గడించిన నేత అని కొనియాడారు. రాయలసీమ ప్రజలతో పాటు తమిళులకు త్రాగు, సాగునీరు అందించేందుకు తెలుగుగంగ ప్రధాన కాలువను తీసుకొచ్చిన ఘనత ఎన్టీ రామారావుది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, హరిశ్చంద్ర ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజా, తెలుగుగంగ కాలువ డైరెక్టర్ క్రాంతి కుమార్ యాదవ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ప్రభంజనం

**– ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన సర్పంచు పల్లె నిర్మలమ్మ**



**జూపాడుబంగ్లా, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ అంటే మూడు అక్ష రాల పేరు కాదని ఒక ప్రభంజనం అని ఎన్టీఆర్ అంటే తెలుగు ప్రజల ఆత్మ గౌరవమని పోతులపాడు గ్రామ సర్పంచు పల్లె నిర్మలమ్మ అన్నారు. మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా సర్పంచు పల్లె నిర్మలమ్మ, టీడీపీ నాయకులు పల్లె శివానంద రెడ్డిలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ స్థానం దేవుడిగా నిలిచిపోయిందన్నారు. తెలుగు జాతి గొప్పతనాన్ని ఢిల్లీకి చూపించిన గొప్ప నాయకుడు అన్నారు. పార్టీ పెట్టిన అతి తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలకు ఆర్థిక స్వతంత్రం ఇచ్చింది ఎన్టీఆర్ అని అన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కు, జనతా వస్త్రాలు, రెండు కి లోల బియ్యం, దేశానికి సంక్షేమానికి పరిచయం చేసిందని ఆయనే అన్నారు. కోటి సభ్యులతో తెదేపా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. కోట్లాది మంది హృదయాల్లో నెలకొన్న మహా నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు. తరాలు మారినా తరగని కీర్తి ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వెంగళాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలను నిషేధించాలి

**– సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య**



**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వెంగళాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంతంలో ఉన్న ఇసుక తవ్వకాలను నిషేధించాలని, ఇసుకను తరలించి సోమ్ము చేసుకుంటున్న ఇసుక తోడేళ్లను శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ఈ చెరువు ఆయకట్టు కింద ఖరీఫ్ సీజన్లో వెయ్యి ఎకరాలకు,రభీ సీజన్లో 500 ఎకరాలకు సాగునీటి పారుదల కలదు. కైరుప్పుల, కారుమంచి, దొడగొండ, కల్లపరి, డి.కోటకొండ, బయలు పత్తికొండ, యాటకల్లు, చెన్నంపల్లి గ్రామాల రైతులకు ఆయకట్టు భూములు ఉన్నాయి. హంద్రీనీవా కాల్వ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెంగళాయ దొడ్డి చెరువులోకి నీటిని మళ్లించాలని, ఇసుక అక్రమ తరలింపు ఆపాలని, ఇసుక తొడేళ్లను శిక్షించాలని, అక్రమార్కుల నుండి కాపాడాలని, చెరువులో ఇసుక తరలింపును నిషేదించాలన్నారు. లేనిపక్షంలో రైతులు, ప్రజలను కలుపుకొని భారీ ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పరిరక్షణ సమితి అధ్యక్షులు విరుపాక్షి, ఎంపిటీసీ మల్లన్న, కైరుప్పుల సర్పంచు వీరభద్ర, రైతు సంఘంనాయకులు వీరేష్, వెంకటేశులు, సుంకన్న, హనుమంతు, మల్లి, శరవప్ప, రాజశేఖర్, యువజన సంఘం నాయకులు గణేష్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే లక్ష్యంగా అందరూ కృషి చేయాలి



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద స్వచ్ఛ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇకపై నెలలో ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీఓ ఉమామహేశ్వర్ రావు తెలిపారు. ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న పరిసరాలు అన్నింటిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య, ఈఓఆర్‌డి శ్రీనివాస్ రావు, తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు చిన్న వెంకటసుబ్బయ్య, ఎస్సై బిటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జయరాం రెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ యుగపురుషుడు




**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామరావు యుగపురుషుడు అని టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం నగరంలోని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళ/లర్పింఆచరు. అనంతరం మెగా బ్లడ్ డొనేట్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, మాజీ సింగిల్‌విండో ప్రెసిడెంట్ ఎన్‌వి.రామక్రిష్ణ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఫిరోజ్, బీసీ సెల్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, అడ్వకేట్ నాగముని, కేతూరు మధు, మైనార్టీ నాయకులు మౌలాలి, మాదన్న, శ్రీనివాసరావు, టైలర్ నాగరాజు, రవిప్రకాష్‌రెడ్డి, లక్ష్మిపురం పుల్లారెడ్డి, రామిరెడ్డి, మురళి, సల్కాపురం దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాలలో పేద ప్రజల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన ఏకైక వ్యక్తి అన్న ఎన్టీఆర్ ఒక్కరే' అని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఆదోని పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నిర్మల్ టాకీస్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్న ఎన్టీఆర్ వల్లనే అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలకు ఆర్థిక, రాజకీయ చైతన్యం లభించిందని వ్యాఖ్యానించారు. సినీ, రాజకీయ రంగాలలో ఎన్టీఆర్ తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అన్న నినాదంతో.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో అభివృద్ధిపథంలో పయనిస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి శ్రేణులకు ఉమాపతినాయుడు పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక మహిళల ఆసుపత్రిలో గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దేవేంద్రప్ప, రామస్వామి, యువ నాయకులు భూపాల్ చౌదరి, టిడిపి కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, ఆదోని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మధిరే భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆయన కార్యాలయంలో దివంగత మహా నాయకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న భాస్కర్ రెడ్డి.

పూలమాలలర్పించి ఘనంగా నివాళులర్పించారు. తెలుగువాడి ఘన చరిత్రను గొప్పగా ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు ఒక్కరేనని కొనియాడారు. టిడిపి నాయకులు సౌదీ రవూఫ్, బుద్ధారెడ్డి, ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, గోపాల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ఎన్బీకే నాగరాజ్, మల్లేశ్వరప్ప, మద్దికేరి రామకృష్ణ, ఎండీ హుస్సేన్, కారుమంచి, నారాయణపురం షాషా వలి, ఇస్వి శ్రీనివాసులు, బీటీ శీన, రెడ్డి మదిరే మాజీ సర్పంచ్ గోవిందు, తిక్కన్న, సలకల కొండ రామకృష్ణ, విరుపాపురం బద్రి రమేష్, షేక్ అన్నా, తిమ్మప్ప, మదిరే శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రాజకీయ చదరంగంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బలి

**– ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం**



ఉపాధి పనుల దృశ్యం

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 679 మండలాల్లో 13, 324 గ్రామాలు ఉన్నాయి. పనికి ఆహారం పథకంలో ఎంతో మంది కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉపాధి పొందుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లోనే ఉంటూ వారి విధులు నిర్వహిస్తున్నారు. రాజకీయ చదరంగంలో ఫీల్డ్ అసిస్టెంట్లు బలి పశువులు అవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నా గ్రామాల్లోని స్థానిక నాయకుల నుంచి వారు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందుతున్న వారిలో ఒకరిద్దరు వ్యక్తిగత ప్రలోబాలకు లోబడి ఫిర్యాదులు చేస్తుండటంతో వీరి బ్రతుకులు అగమ్యగోచరంగా మారుతున్నాయి. స్థానిక నాయకులకు చెందిన వారు పనికి రాకపోయినా హాజరు వేయాలని, కమీషన్ ఇవ్వాలని అడుగగా వీటిని ఎదిరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై కక్షపూరితంగా ఫిర్యాదులు చేయిస్తున్నారు. ఈ ఉపాధి హామీ పథకంలో కొన్ని లక్షల మంది పని చేస్తున్నా ఎవరో ఒకరు చేస్తున్న ఫిర్యాదులకు రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఫీల్డ్ అసిస్టెంట్లు బలవుతున్నారు. గ్రామాల్లో ఇదే బ్రతుకు తెరువుగా భావించి జీవనం సాగిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. మరికొంత మంది ఈ వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత శాఖలో జరుగుతున్న అన్యాయాలకు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలకు ఖచ్చితంగా న్యాయం చేస్తారని ఫీల్డ్ అసిస్టెంట్లు వేయి కన్నులతో ఎదురుచూస్తున్నారు.

## ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి బి.సి



ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారకరాముడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించడంతోపాటు స్వయంగా ఆయన కూడా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మరోకరి జీవితంలో వెలుగు నింపుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలవాలని తెలిపారు. అలాగే తెలుగువారి ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆదర్శప్రాయుడని ఆంధ్ర గౌరవాన్ని నిలిపిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అద్యక్షులు టంగుటూరి శీనయ్య, బూషన్న, క్రిష్ణా నాయక్, యాగంటిపల్లె ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, రాయలసీమ ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకల సందర్భంగా శనివారం బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంతో పాటు పెద్దదేవలాపురం, చిన్నదేవలాపురం, జిసి పాలెం, తదితర గ్రామాల్లో ఆయన కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. రాయలసీమ ప్రజలు నేడు మూడు పూటలా కడుపు నింపుకుంటున్నారంటే దానికి కారణం ఎన్టీఆర్ అన్నారు. తెలుగుగంగ పథకం ద్వారా బీడు భూములకు నీరు అందించి పచ్చటి పంట పొలాలుగా తీర్చిదిద్దారని అన్నారు. అంతే కాకుండా రూపాయికి కిలో బియ్యం పథకం తెచ్చి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో భరద్వాజ శర్మ, మల్లేశ్వర్ రెడ్డి, మనోహర్ చౌదరి, దేవలాపురం కృష్ణా రెడ్డి, డిష్ రామలింగం, పెద్దదేవలాపురం సర్పంచు పెద్దినేని పెద్దన్న, సంతజూటూరు సర్పంచు రామచంద్రుడు, కడమలకాల్వ మధన గోపాల్, పాపయ్య, జాకీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ జలాశయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది ఎన్టీఆర్ అని అన్నారు. నిరుపేద జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది అన్నారు. స్త్రీలకు సాధికారత ఇచ్చిన సంస్కర్త అని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన మానవనీయులు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పని చేస్తామని తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులమై ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లా ఖాన్, సీనియర్ తెదేపా నాయకులు అమీర్ హంజా, మైనార్టి నాయకులు డా. జాకీర్ హుస్సేన్, జనసేన నాయకులు షాలు బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి – ఎంపీడీఓ గోపికృష్ణ



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌కు ప్రతి ఒక్కరు సమయం కేటాయించి కృషి చేయాలని ఎంపీడీఓ గోపీకృష్ణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని తాటిపాడు సచివాల యం, ఎంపీడీఓ కార్యాలయం పరిసరాలను పరిశుభ్రం చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ 2025 కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా రెడ్డి, లక్ష్మన్న గౌడు, గ్రామస్తులు, స్వచ్ఛ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**కాలుష్య రహిత సమాజానికి కృషి :** కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ 2025 కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నాగన్న, జూనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలోని పలు సబ్‌స్టేషన్‌లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు, గూడూరు, ఎమ్మిగనూరరు, మాధవరం, పత్తికొండ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఉదయం 10.00గంటల నుంచి సాయంత్రం 5.00గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, ప్రజలు, వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




- కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను అమల్లోకి తీసుకొచ్చింది.
- మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ పేరు మారింది. ఇక నుంచి ఆ నగరాన్ని పుణ్యశ్లోక్ అహల్యాదేవి నగర్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- హర్యానా సీఎం నాయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో నెగ్గారు.
- రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో త్రివిధ దళాలు 'భారత్ శక్తి' పేరిట విన్యాసాలు నిర్వహించాయి. దేశీయ ఆయుధ సామర్థ్యాన్ని చాటిచెప్పటం దీని లక్ష్యం.
- స్వదేశీ సాంకేతికతో భారత్ అభివృద్ధి చేసిన అగ్ని-5 క్షిపణి తొలి పరీక్ష విజయవంతమైంది.
- మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలిచింది.
- ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతరత్న అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.
- 2019 - 24 వరకూ ఐదేళ్ల పదవీకాలంలో కొన సాగిన 17వ లోక్‌సభకు సంబంధించిన సమాచారాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడించింది. ఈ కాలంలో దిగువ సభ మొత్తం 15 సమావేశాలను నిర్వహించగా 55 రోజులు ఈ సమావేశాలు జరిగాయి. ఈ ఐదేళ్లలో మొత్తం 505 మంది ఎంపీలు సుమారుగా 92,271 ప్రశ్నలు సంధించారు. ఒక్కో సభ్యుడు సగటున 315 ప్రశ్నలు అడిగారు.
- రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి స్మరణానంద(95) కన్నుమూశారు.
- లధక్‌కు రాష్ట్ర హోదా, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం తలపెట్టిన 21 రోజుల ఆమరణ నిరాహార దీక్షను పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ విరమించారు.
- లోక్‌సభ సిట్టింగ్ ఎంపీల్లో 44 శాతం మంది అంటే 225 మందిపై క్రిమినల్ కేసులున్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) అనే ఎన్జీవో వెల్లడించింది
- పీహెచ్‌డీ అడ్మిషన్లకు యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించే అవసరం లేకుండా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) స్కోర్ ఆధారంగానే అడ్మిషన్లు కల్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్ణయించింది. 2024-25 నుంచే దీన్ని అమలు చేయాలని అన్ని విశ్వవిద్యాలయాలకు సూచించింది.
- 'ప్రస్తుతం ఇసుక కొరత, కార్బన్ డయాక్సైడ్ వ్యాప్తి పర్యావరణానికి ఇబ్బందిగా మారాయి. దీన్ని అధిగమించేందుకు కార్బన్ డయాక్సైడ్‌ను మట్టి, నిర్మాణ వ్యర్థాలతో కలిపి కొత్త పదార్థాన్ని రూపొందినట్లు ఐఐఎస్‌కు చెందిన సెంటర్ ఫర్ సస్టయినబుల్ టెక్నాలజీస్ తెలిపింది. తాము అభివృద్ధి చేసిన ఈ పదార్థం నిర్మాణాల్లో 30 శాతం సిమెంట్ వాడకాన్ని, 50 శాతం ఇసుక వాడకాన్ని తగ్గిస్తుంది.
- ఇప్పటివరకు అమెరికాకు చెందిన నెట్‌వర్క్ టైమ్ ప్రొటోకాల్ ఆధారంగా పని చేస్తున్న భారత్‌లోని స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు ఇక నుంచి మన సొంత వ్యవస్థ ద్వారా పని చేయనున్నాయి. ఇందుకోసం ఇస్రో 'రుబీడియం అటామిక్ క్లాక్'ను అభివృద్ధి చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా వినియోగిస్తున్న అటామిక్ గడియారాల్లో సీసియం అణువులను ఉపయోగిస్తున్నారు. ఈ గడియారంలో రుబీడియం అణువులను వినియోగించారు.
- మైక్రోసాఫ్ట్ తన విండోస్, సర్ఫేస్ విభాగాల అధిపతిగా భారతీయ మూలాలున్న ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి పవన్ దావులూరిని నియమించింది.
- ప్రపంచంలో మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్'కు పోటీగా భారత్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ డెవలపర్ వీహెచ్ ముఫీద్ ఓపెన్‌సోర్స్ ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'దేవిక'ను రూపొందించారు.
- అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన నూతన శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని ప్రైమ్'ను ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి రాత్రివేళ భారత్ విజయవంతంగా పరీక్షించింది.
- భారతదేశ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరో ఆయుష్మాన్ ఖురానాను 'యూత్ ఐకాన్'గా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.
- 2024లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని సమస్తీపుర్ స్థానం నుంచి పోటీచేస్తున్న 25 ఏంళ్ల శాంభవి చౌదరి అత్యంత పిన్న వయస్కురాలిగా నిలిచారు.
- ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితా లో 200 మంది భారతీయులకు చోటు దక్కింది. గతేడాది ఈ సంఖ్య 169 మంది మాత్రమే.
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన టీశాట్-1ఏ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు.
- చిప్కో, సర్వోదయ ఉద్యమాల నేత, సామాజిక కార్యకర్త మురారి లాల్ (91) రుషికేశ్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో శ్వాస సంబంధిత అనారోగ్యానికి చికిత్స పొందుతూ కన్నుమూశారు.




**ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అపర చాణక్యుడు, పాములపర్తి వెంకట నరసింహారావు, మాజీ ప్రధాని, రైతు నేత చరణ్‌సింగ్, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బీజేపీ కురువృద్ధ నేత ఎల్‌కే ఆద్వానీ, విఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌లకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఒకే ఏడాది ఐదుగురికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించటం ఇదే ప్రథమం.**

- భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించింది.
- ప్రపంచంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఐఐఎం-అహ్మదాబాద్ టాప్-25లో నిలిచింది. ఐఐఎం-బెంగళూరు, ఐఐఎం-కలకత్తా టాప్-50లో చోటు సాధించాయి.
- సరిహద్దు ఉగ్రవాదాన్ని మట్టుపెట్టేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు.
- భారత్‌లో బ్రిటీష్ హైకమిషనర్‌గా లిండి కామెరాన్ నియమితులయ్యారు.
- యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత దేశ జనాభా 144 కోట్లు. ఇందులో 0 నుండి 14 ఏళ్ల వయస్సులో ఉన్నవారు 24 శాతం మంది ఉన్నట్టు నివేదిక పేర్కొన్నది.
- 'స్కైట్రాక్స్' వరల్డ్ బెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ జాబితాలో 2024 సంవత్సరానికి గాను టాప్-100లో భారత్ నుంచి హైదరాబాద్(61వ ర్యాంక్), ఢిల్లీ, బెంగళూరు, ముంబయి విమానాశ్రయాలకు స్థానం దక్కింది.
- అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరామనవమి రోజున బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'లా సూర్య కిరణాలు ప్రసరించాయి.
- రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) నిర్వహించిన ఇండిజెనస్ టెక్నాలజీ క్రూయిజ్ మిస్సైల్ (ఐటీసీఎం) పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్షను నిర్వహించారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ క్షిపణిని తయారు చేశారు. బెంగుళూరుకు చెందిన గ్యాస్ టర్బైన్ రీసర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ ఈ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.
- 2023లో ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే టాప్ టెన్ ఎయిర్ పోర్ట్స్ జాబితా లో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ పదో స్థానంలో నిలిచింది. ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వెల్లడించిన నివేదిక ప్రకారం. 2023లో ఢిల్లీ ఎయిర్ పోర్టులో 7 కోట్లా 22 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 2023లో అంతర్జాతీయంగా ప్రయాణించిన మొత్తం ప్రయాణికుల సంఖ్య దాదాపుగా 850 కోట్లుగా ఉన్నట్లు ఏసీఐ పేర్కొంది.
- భారత నౌకాదళ తదుపరి చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠిని నియమించారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ నేవీ స్టాఫ్‌గా పనిచేస్తున్న త్రిపాఠి, వైస్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ స్థానంలో ఏప్రిల్ 30న బాధ్యతలు స్వీకరించనున్నారు.
- 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సాధికారిక సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆరోగ్య బీమా పథకాలకు ప్రస్తుతం ఉన్న 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది. తద్వారా ఇకపై 65 ఏళ్లకు పైబడిన వారు కూడా ఆరోగ్య బీమా చేసుకోవటానికి వీలవుతుంది. ఏప్రిల్ 1 నుంచే ఈ కొత్త నిర్ణయం అమల్లోకి వస్తుంది. ఫలితంగా ఇకపై అన్ని వయసుల వారికి సరిపోయే ఆరోగ్య బీమా పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలు తీసుకొస్తాయి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు దీని వల్ల ప్రయోజనం కలుగుతుంది.
- 2026 నాటికి అమెరికన్ కంపెనీ ఆర్చర్ ఏవియేషన్ భాగస్వామ్యంతో భారత్‌లో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.
- దొంగతనాలు, మోసాలు, ఆర్థిక నేరాలకు పాల్పడుతూ 'ఇండియన్ చార్లెస్ శోభరాజ్'గా ముద్రపడిన ధనిరామ్ మిట్టల్ (85) మరణించాడు.
- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహా పలువురికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మ పురస్కారాలు అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మ విభూషణ్ పురస్కారాన్ని వెంకయ్య నాయుడు, సులభ్ ఇంటర్నేషన్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం) సంబంధీకులు, ప్రముఖ భరత నాట్య నృత్యకారిణి పద్మా సుబ్రమణ్యం అందుకున్నారు. నటుడు మిథున్ చక్రవర్తి, గాయని ఉషా ఉతుప్, యూపీ మాజీ గవర్నర్ రామ్ నాయక్, పారిశ్రామికవేత్త సీతారామ్ జిందాల్ పద్మభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. తెలంగాణలోని నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాయిద్య కళాకారుడు దాసరి కొండప్ప పద్మశ్రీ అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 132 పద్మ అవార్డులు ప్రకటించగా అందులో 5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని మోదీ తదితరులు హాజరయ్యారు
- మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో ముంబై పోలీసులు నటుడు సాహిల్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు.
- రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ 17వ అధ్యక్షునిగా స్వామి గౌతమానందజీ మహారాజ్ (95) ఎన్నికయ్యారు. గత నెలలో స్వామి స్మరణానందజీ మహారాజ్ పరమపదించటంతో ఈ నియామకం జరిగింది.
- డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను అభివృద్ధి చేసింది.
- పని ప్రదేశాల్లో మహిళల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'శిశు సంరక్షణ సెలవు' మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా పేర్కొన్నది.
- గ్రేటర్ చెన్నైలో వచ్చే ఏడాది మార్చి నుంచి ఎగిరే విద్యుత్ టాక్సీ సేవలు ప్రారంభం కానున్నాయి. దీని ద్వారా నగరం నుంచి 14 నిమిషాల వ్యవధిలో శివారు ప్రాంతమైన తాంబరం చేరుకోవచ్చు.
- ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేసిన లాంగ్ రేంజ్ సూపర్ సానిక్ 'రాంపేజ్' క్షిపణులను వాయుసేన, నౌకా దళాలకు అందజేశారు. దీంతో భారత యుద్ధ విమానాలకు మరో అస్త్రం జతపడినట్లైంది.
- ప్రపంచంలో అత్యంత పెద్ద క్రతువు లోక్‌సభ ఎన్నికల పరిశీలనకు 23 దేశాలకు చెందిన ఎన్నికల సంఘాల ప్రతినిధులు ఢిల్లీ చేరుకున్నారు.
- యూనిసెఫ్ (యునైటెడ్‌నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్) ఇండియా నేషనల్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటి కరీనా కపూర్‌ను నియమించింది.
- శ్రీ శారద మఠం, రామకృష్ణ శారద మిషన్ అధ్యక్షురాలు ప్రవ్రాజిక ఆనందప్రాణ మాతాజీ(98) కోల్‌కతాలో కన్నుమూశారు.
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా అయోధ్య రామాలయాన్ని దర్శించు కున్నారు.
- ఛత్తీస్‌గఢ్ ఉద్యమకారుడు, అడవులు, గిరిజన హక్కుల కార్యకర్త అలోక్ శుక్లా ఈ ఏడాదికి గాను ప్రతిష్ఠాత్మక గోల్డ్‌మ్యాన్ ఎన్విరాన్‌మెంటల్ పురస్కారానికి ('గ్రీన్ నోబెల్') ఎంపికయ్యారు.
- దేశంలోనే తొలిసారిగా షెడ్యూల్డ్ కులానికి చెందిన స్వామీజీ 'జగద్గురు' బిరుదు పొందారు. దేశంలోని 13 అఖాడాల్లో ఒకటైన జునా అఖాడా.. మహా మండలేశ్వర్ మహేంద్రానందగిరికి ఈ బిరుదును ప్రదానం చేసింది.
- భార్యతో అసహజ శృంగారాన్ని అత్యాచారంగా పరిగణించలేమని, మారిటల్ రేప్ అనడానికి ఆస్కారం లేదని మధ్యప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది.



## ఆళ్లగడ్డలో స్వచ్ఛ -ఆంధ్ర కార్యక్రమంపై మున్సిపల్ అధికారుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై అవగాహన సదస్సును అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛ- ఆంధ్రపై నినాదా లు చేస్తూ నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఉంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ , మండల తహసిల్దార్ జ్యోతి రత్న కుమారి, మున్సిపల్ కార్యాలయం ఇంజనీర్ తేజ, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ వుసెన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



ఎన్టీఆర్ చిత్రపటానికి పూల వేసి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మండల కేంద్రమైన గోనెగండ్ల లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవనలు గుర్తు చేశారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత మైన వ్యక్తి అని, బీసీల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్, తిరుపతయ్య, రమేష్నాయుడు, నూరహమ్మద్, మిన్నల్ల, రంగస్వామి నాయుడు, బేతాలబడేసా, రామాంజినేయులు, భారతం రహంతుల్లా, ఫకృద్దీన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టిఆర్ వర్ధంతి



నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా న్యూ బిల్డింగ్స్ లో నాలుగవ ఎంపిటిసి టిడిపి ఇంచార్జ్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్భాష ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు ఎన్టిఆర్ సేవలను కొనియాడారు.కార్యక్రమం లో టిడిపి నాయకులు ఆలంసా గారి మౌలాలి, అజీం,జల్సా గౌస్,జెట్టి సురేష్,ప్రసాద్,కుమార్,సుధాకర్,బారిక్ చామల్ హుసేన్సా,వెంకటయ్య గాంధి, టైలర్ ఖాదర్,మహమ్మద్,రియాజ్,సుబ్రహ్మణ్యం, భికారి, నరసింహతదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో పోలీస్ నిఘా



**పాములపాడు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరాల నియంత్రణ కు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. పాములపాడు మండల కేంద్రంలో శనివారం ఎస్సై సురేష్ బాబు కొన్ని ప్రాంతాలలో డ్రోన్ వినియోగించుకొని కొన్ని ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ పోలీసులు ఘటనా స్థలాలకు వెళ్లకుండా తాము ఉన్నచోటు నుంచే నేరాలు చేస్తున్న వారిని పట్టుకోవడానికి డ్రోన్ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు . ఇప్పటికే ఇతర మండలాలలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి పట్టణ గ్రామ శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి సంబంధిత అధికారులు కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు.

## ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెచప్పుడు

**కర్నూలు కల్చలర్, మేజర్న్యూస్:**

ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండె చప్పుడు అని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తిఓబులయ్య కొనియాడారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో 29వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్య మాట్లాడుతూ 1986లోత ఆను రచించిన తెలుగు భోజుడు అనే శతకాన్ని ఎన్టీఆర్ చేతుల మీదుగ ఆవిష్కరించడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహ్మమద్మియా, కళాకారులు ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, రాజారత్నం, గాండ్ల లక్ష్మన్న, చిదంబరరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**గడివేముల మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను శనివారం టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలమాలలు వేసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి సామాజికంగా,రాజకియంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం,మహిళల సమాన హక్కుల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలు తెలుగు ప్రజల జీవితంలో ఒక మైలు రాయిగా నిలిచి పోయాయని,తెలుగు ప్రజలు ఉన్నన్ని రోజులు ఎన్టీఆర్ వారి గుండెల్లో నిలిచి పోతారని,ఆయన బాటలో నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోసాగునీటి సంఘం అధ్యక్షుడు శకునాల శివశంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్ బాషా, కే.బి మల్లికార్జున, సంజీవరెడ్డి. కొర్ర పుల్లూరు డి.వి రమణ ఐ టి డి పి, సుబ్బారెడ్డి, బిలకల గూడూరు వలి, ఆర్లగడ్డ ఈశ్వర్ రెడ్డి, దేశం రమణారెడ్డి, యువ నాయకులు దేశం శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతికి ఖ్యాతి నిలబెట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్.. కాతా

ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న టిడిపి కన్వీనర్ కాతా

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మధ్య ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నందమూరి తారకరామారావు వర్ధంతిని 18 వ తేదీన జరుపుకుంటారు, మండల కేంద్రంలో మండల టిడిపి కార్యకర్తల మధ్య కాతా రమేష్ రెడ్డి ఎన్టీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూతెలుగుజాతికి తెలుగు చిత్ర పరిశ్రమకు ఏ నలేని సేవలు చేశారని 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం రాష్ట్ర మొత్తం తెదేపా జెండా ఎగరవేశారు అధికారంలోకి వచ్చిన వెంటనేపేదలకు రెండు రూపాయలు బియ్యము ఇచ్చి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు. తెలుగు జాతిలో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన ఘనుడు ఆత్మగౌరవం ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపం ఆయనను1996 జనవరి 18న మరణించిన ఎన్టీఆర్ ను స్మరిస్తూ వర్ధంతిని ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి కమతం రాజశేఖర్ రెడ్డి కమతం వీరారెడ్డి దేవనూర్ మాజీ సర్పంచ్ నాగేంద్ర అలగనూరు సుధాకర్ యాదవ్ శేసిరెడ్డి , జలకనూరు భాష రంగారెడ్డి ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాషా నివాళులర్పించారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్

ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు

167 మంది రక్తదానం చేశారు



రక్తదాన శిబిరంలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** నటుడిగా, పాలకుడిగా చెరగని ముద్రవేసిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, తెలుగువాడి ఖ్యాతిని నల మూలల చావాటిన వ్యక్తి యుగపురుషుడు ఎన్టీఆర్ అని టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేస్తున్న సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 167 మంది రక్తదానం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త, తరతరాలకు రాజకీయ చైతన్య స్ఫూర్తిగా నందమూరి తారక రామారావు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, బట్ట నినాదంతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల సంక్షేమానికి ఎనలేని పాటుపడ్డారన్నారు. పేదవారికి రేషన్ చేరుతుందంటే అది ఎన్టీఆర్ పుణ్యమేనని, పింఛన్, ఉచిత కరెంటుకు కేరాఫ్ అడ్రెస్స్ గా ఎన్టీఆర్ నిలిచారన్నారు. ఈ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ ఆశయాలు అనుగుణంగా రాష్ట్రం మరింత ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన టీడీపి నాయకులు..



స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో వీరభద్ర గౌడ్,టీడీపి నాయకులు.

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి మోడీ,రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి ప్రణాళికతో మన దేశాన్ని స్వచ్ఛంగా ఉంచాలనే ఉద్దేశం తో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్య క్రమం చేపట్టారని అందులో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో చేపట్టినట్లు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తెలిపారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమం డీఎల్ వీరభద్రప్ప,పంచాయతీ అధికారి ప్రభాకర్లతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని తెలుగువారి కోసం సినిమా రంగానికి స్వస్తి పలికి చైతన్య రథం పై ఉమ్మడి ఆంధ్ర అంతా తిరిగి కొత్త పార్టీ పెట్టి తెలుగు ప్రజల గుండెల్లో ఆరాధ్య దేవుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, నరసప్ప, రాంనాథ్ యాదవ్,కొమ్ము రామాంజి,పటేల్యాదవ్, గుండన్న,రాము యాదవ్, సోమశేఖర్, అంజి,అంబన్న, వన్నూర్ వలి,జలందర్, అంజినేయులు,యువరాజు,నాగరాజు,రామాంజినేయులు పాల్గొన్నారు.

## పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక యం.ఎస్ ( పెద్ద పార్క్)లో మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఇలు,నీరజ, రాజు, ఏఈలు శరత్ చంద్ర మదన్ కుమార్, మేనేజర్ వరప్రసాద్, శానిటరీ ఇన్స పెక్టర్ శ్రీనివాసులు, సత్యన్నా, ఆర్వో అస్లాం, ఆర్ఐ సూరి బాబు, వార్డు సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అటు మీరు – ఇటు మేము

- ఎవరికివారే ఎమునాతీరే
- కోసిగిలో తిక్కారెడ్డి వర్గం, రాఘవేంద్రరెడ్డి వర్గాలుగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు
- అయోమయంలో కార్యకర్తలు



తిక్కారెడ్డి తనయుడు దివాకర్‌రెడ్డి ఒకవైపు



రాఘవేంద్రరెడ్డి వర్గంలో ముత్తురెడ్డి, రామిరెడ్డి ఒకవైపు

**కోసిగి మేజర్ న్యూస్:** పార్టీ ఒకటైనా పంతాలు మాత్రం వేరు, వర్గాలు వేరు. మీకు మీరే–మాకు మామే అనే విధంగా మంత్రాలయం నియోజకవ ర్గం లోని కోసిగి గ్రామంలో ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలను రెండు వర్గాలుగా చీలిపోయి తిక్కారెడ్డి వర్గం ఒకవైపు, రాఘవేంద్రరెడ్డి వర్గం ఒకవైపు వర్ధంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టి రామారావు వర్ధంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగలా చేసుకోవాలని ఆదేశిస్తే కోసిగిలో మాత్రం ఎవరికివారే యమునా తీరులా వర్ధంతి వేడుకలను జరుపుకోవడంతో మండలంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. తెలుగుదేశం కార్యకర్తలు యే వర్గంలోకి వెళ్ళాలో, ఎవరికి మద్దతు ఇవ్వాలో.. తిక్కారెడ్డివర్గంవైపు వెళితే రాఘవేంద్రరెడ్డి వర్గంవారు ఎక్కడ పార్టీకి దూరం పెడుతారోనని రాఘవేంద్రరెడ్డి వర్గంలోకి వెళితే జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఏమిచేస్తాడో ఏమోనని.. కార్యకర్తలు కొట్టుమిట్టాడుతూ అయోమయ పరిస్థితిలో ఉన్నారు. తిక్కారెడ్డివర్గం నీలకంఠ కాంప్లెక్స్ దగ్గర, రాఘవేంద్రరెడ్డి వర్గం తేరుబజారు కాంప్లెక్స్‌లో వర్ధంతి వేడుకలు చేపట్టారు. ఎన్నికలకంటే ముందు ఏర్పడిన వర్గవిభేదాలు పార్టీ పరిపాలనలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా.. ఇప్పటికీ వర్గవిభేదాలతో మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ కొట్టుమిట్టాడుతుంది. కొన్నిరోజులక్రితం అర్లబండలో వెలసిన శ్రీఅంభాభవాని రథోత్సవంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఒకవైపు, తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఒకవైపు ఎడమొహం, పెడమొహంతో పాల్గొనడం జరిగింది. కనీసం జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డిగాని, మంత్రాలయం నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఇద్దరు కనీసం మాట్లాడుకోకుండా పలకరించుకోకుండా వెళ్ళిపోవ డంతో మండలంలో పెద్దచర్చాంశనీయంగా మారింది. ఈ వర్గవిభేదాలు ఎప్పుడు ఆగుతాయో.. కార్యకర్తలు భవిష్యత్తు ఎవరు చక్కదిద్దుతారోనని వెయ్యికళ్ళతో ఎదురు చూస్తున్నారు.

## పాముకాటుపై అవగాహన అవసరం



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** పాముకాటుపై అవగాహన ఎంతో అవసరమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శశికళ అన్నారు. శనవారం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాల యంలో పాము కాటు నిర్వహణ, రేబిస టీకా, రేబిస్ టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. రేబిస్‌వ్యాధి కుక్క కాటు వల్ల వస్తుందన్నారు. అన్ని పాములు విషపూరితమైనవి కాదని, పాము కాటు పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులు నాగప్రసాద్, హేమసుందరం పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు కాదు ప్రభంజనం



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ అనేది పేరు కాదని ఓ ప్రభంజనమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేష్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, తొలిశాపురం మహేష్‌రెడ్డి, బుగ్ర వెంకటేష్‌నా యుడు, కొంతలపాడు రామాంజనేయులు, బోయ క్రిష్ణ, దిగువపాడు రసూల్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఈ నెల 21,22వ తేదీల్లో ఆధార్ వారోత్సవాల్లో భాగంగా ఉయ్యాలవాడ, తుడుమలదిన్నె గ్రామాల సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ ఉమామహేశ్వర్ రావు తెలిపారు. ఇప్పటి వరకు ఆధార్ అప్‌డేట్ చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కర్నూలు ఎంపీ బస్తిపాటినాగరాజు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామ పంచాయతీలో కోడుమూరు ఎమ్మెల్యేబొగ్గుల దస్తగిరి తో కలిసి ఎంపీ పాల్గొన్నారు. మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసులు, ఎంపీఈవో జి.రఘునాథ్, టీడీపీ నాయ కులు, పాల్గొన్నారు.



రోడ్లను ఊడుస్తున్న ఎమ్మెల్యే కర్నూలు ఎంపీ బస్తిపాటినాగరాజు

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎమ్మెల్యే కె.ఈశ్యాంబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నాలుగు స్తంభాల కూడలిలో స్వచ్ఛ దివాస్ ఎమ్మెల్యే, ఆర్డీఓ భరత్ నాయక్, సర్పంచు కొమ్ముదీపిక రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలోని అపా రిశుద్ధ్య ప్రదేశా లను గుర్తించాలని సూచించారు. చెత్తకుప్పల తొలగింపు, తాగునీటి వసతుల క్లోరినేషన్, మురికి కాల్వలు శుభ్రం చేయాలన్నారు. ఇంటింటా తడి చెత్త పొడి చెత్త ప్రక్రియ కొనసాగించాల న్నారు. ఎంపిడిఓ స్వర్ణలత, ఈఓ నరసింహులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



రోడ్లను ఊడుస్తున్న ఎమ్మెల్యే

## రైతు బాంధవుడు స్వర్గీయ ఎన్టీరామారావు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వేల ఎకరాల బీడు భూములకు సాగునీరందించేందుకు తెలుగు గంగను తెచ్చి సాగునీరందించి రైతు కుటుం బాల్లో ఆనందం నింపిన రైతు బాంధవుడు స్వర్గీయ నందమూరి తారక రామరావు టిడిపి నాయకులు కెజి గోవిందరెడ్డి, వంగాల శివరామిరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, వేణు,అబ్దు ల్లాపురం బాష, కలిముల్ల, నాగూర్ ఖాన్, మల్లికార్జున రెడ్డిలు అన్నారు. శనివారం శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేవాల మేరకు రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానికి గౌడు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీ రామారావు అని అన్నారు. వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చి విస్తారంగా పంటలు పండేందుకు తెలుగంగ కాల్వకు శ్రీకారం చుట్టిన మహనీయుడు రామారావు అని అన్నారు. బీడు భూములను సస్యశ్యామలం చేసి రైతుల ఇళ్ళలో సిరుల పంటలు కురిపించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం రక్తదాని శిబిరం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

## పీఎం ఇంటర్న్‌షిప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



నంద్యాల జిల్లా కలెక్టర్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువ తకు ఉపాధి నైపుణ్య అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈనెల 21వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పథకంలో ఎంపికైన అభ్యర్థులు దేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తామన్నారు. వన్‌టైం గ్రాంట్ కింద రూ.6వేలతో పాటు ప్రతినెల రూ.5వేలు స్టైఫండ్ కూడా చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్‌సి, హెచ్ఎస్‌సి, ఐటీఐ, పాలిటెక్నిక్, బీఎస్సీ, బీకాం, బీసీఏ, బీఫార్మసీ తదితర గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు 21 నుంచి 24ఏళ్ళ మధ్య వయస్సు కలిగి ఉండి వార్షిక ఆదాయం రూ.8లక్షల లోపు ఉండాలన్నారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు చార్జీలపై ఫిర్యాదులు



జాయింట్ కలెక్టర్ విష్ణు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం–2 పథకం ద్వారా అర్హులైన ప్రతి గ్యాస్ వినియోగదారునికి ఒక సంవత్సరం నకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ఇచ్చే పథకంను ప్రవేశపెట్టడం జరిగిందని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తెలిపారు. అయితే డెలివరీ బాయ్స్ గ్యాస్ వినియోగదారుల నుంచి వివిధ పేర్లతో అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. కావున ఈవిషయంపై 15కి.మీ లోపు ఉన్న వినియోగదారునికి డెలివరీ సమయంలో ఎటువంటి అదనపు చార్జీలు ఇవ్వనవసరం లేదన్నారు. 15కి.మీ దాటిన వినియోగదారులు రీఫిల్ డెలివరీకి రూ.30లు అదనంగా చెల్లించాలన్నారు. ఎవరైనా డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు చేస్తే టోల్ ఫ్రీ నెం.1967 ద్వారా, 1800 2333555నకు తెలియజేయవచ్చన్నారు. ఈపథకంలో ఎటువంటి అవకతవకలు జరిగినా ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్, డెలివరీ బాయ్స్‌పై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## తుంగభద్రలో గాలింపు



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని బుధవారపేటకు చెందిన లతీఫ్‌బాష కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం సుంకేసుల డ్యామ్ వద్దకు వెళ్లారు. అయితే ప్రమాదవ శాత్తు లతీఫ్‌బాష కాలు జారిపడి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో శనివారం ఉదయం ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది డ్యామ్ వద్ద గాలింపు చేపట్టారు. అయితే లతీఫ్‌బాష ఆచూకీ లభించడం లేదు. ఆదివారం కూడా గాలింపు చర్యలు చేపట్టనున్నారు.

## న్యాయసేవలపై శిక్షణ కార్యక్రమం




మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు, పిల్లల స్నేహపూర్వక న్యాయ సేవలపై న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటీర్లకు శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి.కబర్ది న్యాయవాదులకు శిక్షణ ఇచ్చారు. పిల్లలకు అందిస్తున్న న్యాయ సేవలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో శివరామచంద్రరావు, చైల్డ్ వెల్ఫేర్‌కమిటీ మెంబర్ వెంకటరామయ్య, రేవతి, జ్యోష్న పాల్గొన్నారు.